మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

కుట్రలు.. అరాచకాలతో ప్రజాస్వామ్యం ఖూనీ

నామినేషన్ల నుంచి ఏకగ్రీవాల దాకా.. రిగ్గింగ్, అరాచకాలు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పచ్చ గూండాల అంతులేని దౌర్జన్యాలు
- బెదిరింపులు, దాడులు, హింసాకాండతో నయా బీహార్ గా రాష్ట్రం
- దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైన పచ్చ మూకల విధ్వంసకాండ



ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజాస్వామ్యం చట్టపగలు హత్యకు గురవుతోంది. ప్రజల తీర్పుతో గెలవాల్సిన ఎన్నికల్లో పోటీ చేసే అవకాశమే లేకుండా చేస్తే ఇక ప్రజాస్వామ్యానికి అర్థమేమిటి? స్థానిక ఎన్నికలు ప్రకటించక ముందే ఎన్ఐఆర్ లో వైయస్సార్ సీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపు కుట్ర చేశారు. వార్డుల పునర్విభజనలోనూ తమకు అనుకూలంగా మార్చేసుకున్నారు. పోటీకి ముందే వైయస్సార్ సీపీ అభ్యర్థులపై బెదిరింపులకు పాల్పడ్డారు. నోడ్యూస్ సర్టిఫికెట్లు, ఇతర ధ్రువపత్రాలు నిరాకరించారు. బైండోవర్ కేసులు పెట్టారు. నామినేషన్ వేయడానికి వెళ్లే అభ్యర్థులను అడ్డుకున్నారు. దాడులు చేశారు. కర్రలు, రాడ్లతో హింసాకాండ చేశారు. ప్రతిపక్ష నాయకులను గృహ నిర్బంధం చేశారు. అభ్యర్థుల చేతుల్లోని పత్రాలే కాదు, ఎన్నికల అధికారుల చేతుల్లోంచి కూడా పత్రాలు లాక్కున్నారు. నామినేషన్లకూ రక్షణ లేదు. మహిళలని కూడా చూడకుండా దాడులు చేసి, నామినేషన్ పత్రాలు లాక్కున్నారు. ప్రూఫ్ టీనీ పేరిట ఇష్టానుసారం నామినేషన్లు తిరస్కరించారు. ప్రతిపక్ష పార్టీ పేరుతో ఫేక్ నామినేషన్లు వేసి ఉపసంహరణ చేసుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణకూ బెదిరింపులు, అరాచకమే కొనసాగింది. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా ఎన్ఈసీ, డీజీపీ, పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇవ్వాళ పోలింగ్ సందర్భంగా పచ్చ గూండాలను మోహరించి అరాచకాలకు కుట్రలు పన్నుతున్నారు. మొత్తంగా ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అరాచకం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.



మార్కాపురం జిల్లా కొనకనమిట్లలో నామినేషన్ వేయించాలని ఓ మహిళ నవకోటి మిత్ర కాళ్లు పట్టుకున్న వైఎస్సార్సీపీ అభ్యర్థిని బాలగురవమ్మ

1. **ఓటర్ల జాబితాలోనే కుట్ర:** ఎస్ఐఆర్ పేరుతో వైయస్సార్సీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపునకు ప్రయత్నం
2. **వార్డుల పునర్విభజనలో మాయ:** అధికార పార్టీకి అనుకూలంగా మార్పులు చేశారు
3. **పోటీకి ముందే బెదిరింపులు:** ధ్రువపత్రాల నిరాకరణ.. బైండోవర్ కేసులతో వేధింపులు
4. **నామినేషన్లకు అడ్డంకులు:** అభ్యర్థులపై దాడులు.. ప్రతిపక్ష నేతల గృహనిర్బంధం
5. **కర్రలు, రాడ్లతో దాడులు:** మహిళా అభ్యర్థులపైనా హింస.. నామినేషన్ పత్రాల చింపివేత
6. **అధికారుల చేతుల్లోనూ చింపివేత:** రిటర్నింగ్ అధికారులకు ఇచ్చిన పత్రాలకూ రక్షణ కరువు
7. **స్క్రూటినీలో అక్రమాలు:** ఇష్టానుసారం నామినేషన్ల తిరస్కరణ
8. **ఫేక్ నామినేషన్లు:** ప్రతిపక్షం పేరుతో దొంగ పత్రాలు.. ఉపసంహరణలకు బెదిరింపులు
9. **సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరు:** సుప్రీంకోర్టు ఆదేశించినా ఎస్ఈసీ, డీజీపీ, పోలీసులు, ప్రభుత్వం పట్టించుకోలేదు
10. **పోలింగ్‌లోనూ అరాచకాలకు కుట్ర:** టీడీపీ గూండాల మోహరింపు.. ఎన్నికల హింసపై దేశవ్యాప్త చర్చ!

సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికి..

అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్ హామీలు అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు వెన్నుపోటు పార్టీ నాయకులు గద్దెనెక్కాక వాటిని పక్కనపడేశారు. గత జగన్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధిని నీర్వీర్యం చేశారు. రెడ్ బుక్ పేరుతో రాష్ట్రంలో శాంతి భద్రతలను కూడా సర్వనాశనం చేశారు. 28 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం సాధించినది విధ్వంసం తప్ప ఏమీ లేదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఛీకొట్టడం ఖాయమన్న విషయం అర్థమై.. గెలుపు కోసం కుట్రలు.. అడ్డదారులు వెతుక్కున్నారు. అందులో భాగంగా మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో దశ కుట్రలు చేశారు.

- మిగతా 2-8 పేజీల్లో..